RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 70 గురువారం 11-07-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## ట్రైన్ లో లైంగిక దాడికి యత్నం - మద్యం మత్తులో ట్రైన్ నుంచి జారి క్రిందపడిన మహిళ

### లైంగిక దాడికి యత్నించిన వ్యక్తి కూడా ట్రైన్ నుండి క్రింద పడిన వైనం

మిర్యాలగూడ, విశాఖ ఎక్స్ ప్రెస్ రైల్లో మద్యం మత్తులో ఓ యువకుడు ప్రయాణికురాలిపై లైంగిక దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన లో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. సికింద్రాబాద్ నుంచి భువనేశ్వర్ వెళ్లే విశాఖ ఎక్స్ప్రెస్ మంగళవారం రాత్రి 7గంటలకు మిర్యాలగూడ స్టేషన్కు చేరుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే రైలు వేగం తగ్గింది. అదే సమయంలో ఎస్-2 బోగిలో ప్రయాణిస్తున్న ఓ మహిళ వాష్రూమ్ నుంచి తన సీటు వద్దకు వెళ్తుండగా డోర్ వద్ద మద్యం మత్తులో ఉన్న ఒడిశాకు చెందిన బిశ్వాస్.. ఆమె నడుము పట్టుకుని కిందకు లాగాడు. ఈ క్రమంలో ప్రయాణికురాలు రైలు నుంచి కిందపడిపోయింది. కొద్ది దూరం వెళ్లిన తర్వాత బిశ్వాస్ కూడా రైలు నుంచి కిందపడ్డాడు. గాయ పడిన బాధితురాలు సమీపంలోని తండా వద్దకు నడుచుకుంటూ వెళ్లి స్థానికులకు విషయం చెప్పింది.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిటి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# ఆర్థిక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



విజయవాడ, జూలై10, ఆర్థిక శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే నేడు ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించారు. రాష్ట్రానికున్న అప్పుల లెక్కలపై చంద్రబాబు ఆరా తీశారు. ఇప్పటికే అన్ని రకాల అప్పులు కలిపి మొత్తంగా రూ. 14 లక్షలు కోట్లు ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.అమరావతి: ఆర్థిక శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పూర్తి స్థాయిలో దృష్టిసారించారు. ఈ క్రమంలోనే నేడు ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించారు. రాష్ట్రానికి ఉన్న అప్పుల లెక్కలపై చంద్రబాబు ఆరా తీశారు. ఇప్పటికి అన్ని రకాల అప్పులు కలిపి మొత్తంగా రూ.14 లక్షలు కోట్లు ఉండొొచ్చని ఆర్థిక శాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కాగా పెండింగ్ బిల్లులు ఎంత మొత్తంలో ఉన్నాయనే అంశంపై చంద్రబాబు సమీక్షించనున్నారు.ఎండింగ్ బిల్లుల వివరాలు కోరుతూ ఇప్పటికే శాఖల వారీగా ఆర్థిక శాఖ వివరాలు కోరింది. రాష్ట్రానికి వస్తున్న ఆదాయాలు.. కేంద్రం నుంచి రాబట్టాల్సిన నిధులపై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టాలని ఆర్థిక శాఖ ప్రతిపాదించింది. ఓటాన్ అకౌంట్ పెట్టే అంశంపై ఇవాళ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక శాఖపై విడుదల చేయాల్సిన శ్వేత పత్రంపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు.

## సెప్టెంబర్ లో బడ్జెట్ సమావేశాలు

విజయవాడ, జూలై10, (న్యూస్ పల్స్) ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నెల 22 నుంచి సమావేశాలు ప్రారంభించే అవకాశం ఉంది. ఐదు రోజులు పాటు సభను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. అనంతరం గవర్నర్ ప్రసంగం పై చర్చ, ధన్యవాదాలు తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై సమీక్షించి బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సమయం లేకపోవడంతో.. మూడు నెలలకు సంబంధించి తాత్కాలిక బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం నాలుగు నెలలకు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈనెల 31 తో ముగియనుంది.ఏపీ ప్రభుత్వం కొత్త పథకాల అమలుపై ఫోకస్ పెట్టింది. ఇది ఒక కొలిక్కి తీసుకొచ్చిన తరువాతే బడ్జెట్ పై స్పష్టత ఇవ్వాలని భావిస్తోంది. అందుకే మూడు నెలలకు తాత్కాలిక బడ్జెట్ కోసం ఆర్డినెన్స్ తీసుకొచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆర్థికంగా వెసులుబాటు, వివిధ శాఖల్లోని ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చిన తర్వాత.. సెప్టెంబర్ నాటికి పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ఆర్డినెన్స్ కు సంబంధించిన ప్రతిపాదనపై సీఎం ఆమోదం కోసం ఆర్థిక శాఖ ఎదురుచూస్తోంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత అసెంబ్లీ సమావేశాలను రెండు రోజులు పాటు నిర్వహించారు. తొలి రోజు ప్రోటెం స్పీకర్ గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరించారు. ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. రెండో రోజు అసెంబ్లీ స్పీకర్ గా చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఎన్నుకున్నారు. అటు తరువాత సభ వాయిదా పడింది. అయితే ఇప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రెండు శ్వేత పత్రాలను విడుదల చేశారు. ఈరోజు విద్యుత్ విధానాలపై శ్వేత పత్రం విడుదల చేయనున్నారు. కాగా ఈ సమావేశాలకు జగన్ హాజరవుతారా? లేదా? అన్నది చూడాలి. ఆర్థికపరమైన అంశాలన్నీ ఓ కొలిక్కి వచ్చిన తర్వాత.. బడ్జెట్ పై చంద్రబాబు ప్రభుత్వం ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం.

### శ్రీవారి భక్తులకు అన్నప్రసాదం పంపిణీలో నాణ్యత పెరిగింది : టీటీడీ ఈవో

తిరుమల : తిరుమల( శ్రీవారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు మరింత రుచికరమైన అన్న ప్రసాదాలు అందించేందుకు ఇటీవల తీసుకున్న చర్యల వల్ల నాణ్యత బాగా పెరిగిందని టీటీడీ (ఐఅ) ఈవో జె.శ్యామలరావు చెప్పారు.తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని జేఈవో వీరబ్రహ్మంతో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తిరుమలలో ప్రతిరోజు 2 లక్షల మందికి టీటీడీ అన్నప్రసాదాలు అందిస్తోందని తెలిపారు. భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్న ప్రసాదాలు అందించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఒదులో భాగంగా అన్నప్రసాద భవనంలో అధునాతనమైన శాస్త్ర, సాంకేతిక పద్ధతిలో కూరగాయలు, ముడి సరుకుల నిల్వ, పారిశుద్ధ్యం, ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు నిపుణులైన అధికారులను నియమిస్తామన్నారు. 10 ? 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఇందుకోసం దేశంలోని ప్రముఖ చెఫ్లు(అష్ట్రవటట) , క్యాటరింగ్ నిపుణులతో ఏర్పాటు చేసిన కమిటీ సమగ్ర నివేదిక సమర్పించిందన్నారు.

# వచ్చే మూడు రోజులు ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు..



పశ్చిమ బంగాళాఖాతంలో దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం మీదగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది.. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.షీర్ జోన్ లేదా గాలుల కోత సుమారుగా 20ళీఔ పొడవున , సగటు సముద్ర మట్టానికి 3.1 ఢ5.8 కిమీల మధ్య ఎత్తుతో దక్షిణం వైపు ఏటవాలుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ శాఖ వెల్లడించింది.ధవారం, గురువారం, శుక్రవారం: తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.బుధవారం, గురువారం, శుక్రవారం: తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.తెలంగాణలో కూడా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది.

# గురుకులాల సమస్యలను పరిష్కరిస్తాం

### పూర్తికాని భవనాలను పూర్తి చేయిస్తాం

### టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం,జూలై10 : రాష్ట్రంలో గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు.టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తొలిసారిగా ప్రారంభించారని గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం విశాఖపట్నం జిల్లా సింహాచలం అడవివరం సమీపంలోని గురుకుల పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. అనంతరం గురుకుల విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ఆ క్రమంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే గంటా భోజనం చేశారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలో విద్యార్థులకు



అందిస్తున్న భోజన వసతులు బాగున్నాయన్నారు. అయితే గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన అదనపు భవనాలు ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉండిపోయాయని తెలిపారు. వీటి నిర్మాణాన్ని గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. ఇక వాటి నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. అలాగే గురుకులాల్లోని పలు సమస్యలను సైతం విద్యార్థులు సిబ్బంది తమ దృష్టి తీసుకువచ్చారన్నారు. వాటిని సైతం పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యారంగానికి గతంలోనే టీడీపీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందని.. అదే ప్రాధాన్యతను ప్రస్తుతం కొనసాగిస్తుందని మాజీ మంత్రి గంటా స్పష్టం చేశారు. మరోవైపు టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు గురువారం విశాఖపట్నం వస్తున్నారన్నారన్నారు. ఈ సందర్భంగా గతంలో తాము ఇచ్చిన హామీలను ఆయన దృష్టికి తీసుకువెళ్తామని గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 2014లో విశాఖపట్నం జిల్లా భీమిలీ నుంచి టీడీపీ అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో ఆంధ్రా ఓటరు.. టీడీపీ పట్టం కట్టారు. దీంతో రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో విద్యా శాఖ మంత్రిగా గంటా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పటిష్టం కావడానికి చర్యలు చేపట్టారు. అందులోభాగంగా పలు జిల్లాలో గురుకుల పాఠశాలు ఏర్పాటు చేయడంతోపాటు.. ఆ యా పాఠశాల్లోని అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే.

# ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైఓవర్ పూర్తి

### నిర్మాన పనులను పరిశీలించిన ఎంపి దగ్గుబాటి

రాజమండ్రి,జూలై10(ఆర్ఎన్ఎ): తూర్పుగోదావరి జిల్లా మోరంపూడి ఫ్లైవోవర్ వంతెన నిర్మాణ పనులను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ... మోరంపూడి ఫ్లైవోవర్ వంతెన నిర్మాణం కోసం మాజీ ఎంపీ మురళీమోహన్ కృషి చేశారని గుర్తుచేశారు. గత ఎంపీ మార్గాని భరత్ వంతెన నిర్మాణం కోసం కృషి చేసినట్టు అబద్ధ ప్రచారం చేసుకున్నారని మండిపడ్డారు. ప్రచారం కోసం శిలాఫలకం ఏర్పాటు చేసుకొని ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైవోవర్ పనులను పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకువస్తామని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే మోరంపూడి ఫ్లైవోవర్ వంతెన కోసం కృషి చేశాను. మోరంపూడి సెంటర్లో జరిగిన ప్రమాదాలను అప్పటి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్ళి వంతెన నిర్మాణ పనులు మంజూరు చేయించాను. వైసీపీ ఎంపీ మార్గాని భరత్ వంతెన నిర్మాణ పనులు ఆయనే మంజూరు చేయించినట్టు ప్రచారం చేసుకోవటం సరికాదు. వంతెన నిర్మాణ పనులు నేను మంజూరు చేయించిన విషయం కేంద్ర మంత్రికి, రాజమండ్రి ప్రజలకు తెలుసని మాజీ ఎంపీ మురళీ మోహన్ వెల్లడించారు.



# పట్టిసీమ రైతులకు జగన్ క్షమాపణ చెప్పాలి : ఏపీ మంత్రి నిమ్మల



అమరావతి : పట్టిసీమను వట్టిసీమ అని వ్యాఖ్యనించిన వైఎస్ జగన్వట్టిసీమ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. గురువారం గుంటూరు జిల్లా ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు చేసి రెగ్యులేటర్ గేట్లను తెరచి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అత్యంత అవసరమైన తాగు, సాగునీటినినిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. 365 రోజులు ఇసుక, భూములు, మద్యం, గనుల దోచుకోవడంపై దృష్టిపెట్టి ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం ప్రతి చుక్క నీరును ఒడిసిపట్టుకుని ప్రతి ఎకరాకు నీరందించే లక్ష్యంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వానికి ప్రాధాన్యత రంగాల గురించి తెలియకపోవడంతో రాష్ట్రంలోని ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేశారని మంత్రి పార్థసారథి దుయ్యబట్టారు. 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే చింతలపూడి ప్రాజెక్టును పట్టించుకోకపోవడం వల్ల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు బీళ్లుగా మారుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల తాగునీటిలో ఫ్లోరైడ్ సమస్య ఉత్పన్నమవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి ఓటమిపై కెటిఆర్ విమర్శలు

### మంత్రి సత్యకుమార్ ఘాటుగా ప్రతిస్పందన

### ధరణిలాగే ఇక్కడా మీ నేతం భూ కబ్జాలు అంటూ విమర్శలు

అమరావతి,జూలై10: ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఓడిపోవడంపై బాధను వ్యక్తం చేసిన బిఆర్ఎస్ కెటిఆర్ తీరుపై ఏపీ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు చేశారు. మీరు ధరలణిలో భూములు కాజేసినట్లే ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్ఇ గుడ్మార్నింగ్ పేరుతో భూములను కబ్జా చేశారని అన్నారు. అందుకే ప్రజలు అతడిని ఓడిస్తే కెటిఆర్కు ఏమొచ్చిందని అన్నారు. ఈ ఇద్దరి మధ్య భూ అనుబంధం ఉందా అని ప్రశ్నించారు. అయితే ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ సెటైర్లు, ఆయనను మాజీ మంత్రి కేటీఆర్ బ్లాక్ చేయడం.. రెండు తెలుగు రాష్ట్ర జకీయాల్లో హాట్ టాపిక్గా నిలిచింది. ఏపీ ఎన్నికల్లో జగన్ ఓటమి, ధర్మవరంలో కేతిరెడ్డి ఓడిపోవడంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ సెటైరికల్ కామెంట్స్ చేశారు. దీంతో ఆయన ఎక్స్ అకౌంట్ను కేటీఆర్ బ్లాక్ చేసేశారు. ఏపీలో వైఎస్సార్పీపీ ఓడిపోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని.. అలాగే నిత్యం ప్రజల్లో ఉండే కేతిరెడ్డి ధర్మవరంలో ఎలా ఓటమి చెందారనేది అర్థం కావడం లేదంటూ కేటీఆర్ మీడియాకు తెలిపారు. దీనిపై ఏపీ మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ.. తనదైన శైలిలో కేటీఆర్పై మాటల దాడికి దిగారు. దీంతో ఏపీ మంత్రి వ్యాఖ్యలను తట్టుకోలేక మాజీ మంత్రి కేటీఆర్ ఏకంగా ఆయన ట్విట్టర్ అకౌంట్ను బ్లాక్ చేసేశారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే ఓటమి పై తెలంగాణా మాజీ మంత్రి కేటీఆర్ చిలక పలుకులు పలుకుతున్నారు.. ధరణి పేరుతో తెలంగాణలో మీరు నడిపిన భూమాఫియా లాగానే ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో మీ భూభకాసుర మిత్రుడు ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు, ప్రజలు ఆస్తులను ఆక్రమించాడు. చివరికి చెరువులు కొండలను కూడా కబళించాడు.

# సంపాదకీయం

గురువారం 11-07-2024

## డేంజర్ సిగ్నల్స్....

ఈ రోజు గట్టెక్కితే చాలు అనేదే ప్రలోభం అంటే. అందువల్ల అనేక ప్రలోభాలకు ప్రజలను గురి చేస్తుంటారు నాయకులు. ప్రజలు నిశితంగా గమనించాల్సింది హామీలు అమలు చేయదగినవా అనేది. ఇది చాలా ముఖ్యం. అమలు చేయదగిన హామీలను నమ్మవచ్చు. అలాంటి హామీలను నమ్మటానికి తాయిలాలు అవసరం లేదు. ప్రతి మనిషికీ విచక్షణ ఉంటుంది. ప్రతి మనిషికీ అర్థం అవుతుంది ఎవరు ఏం చెప్తున్నారు, వారి ఉద్దేశాలు ఏమిటి అనేది. గతంలో ఏం చెప్పారు, ఎంతమేరకు చేశారనేది ప్రతి మనిషీ బేరీజు వేసుకోగలడు. అయితే ప్రలోభాల ముందు మనిషి విచక్షణా జ్ఞానం బలహీనపడే ప్రమాదం ఉన్నది. కర్ణాటకలో వరసగా ప్రభుత్వం పన్నులు పెంచుతూ పోతుంది. ఇది తెలుగు రాష్ట్రాలకు డేంజర్ సిగ్నల్స్ పంపుతుంది. కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికలు అయిన తర్వాత తమ ఖజానాను నింపుకునేందుకు అనేక రకాలుగా పన్నులు పెంచుతూ వస్తుంది. ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ఆ మాత్రం పన్నులు పెంచకపోతే రాబడి ఎక్కడి నుంచి వస్తుందని కర్ణాటక పాలకులు ప్రశ్నిస్తున్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నా, ఇచ్చిన హామీలను ప్రజలకు అందించాలన్నా ఖచ్చితంగా ప్రజలపై భారం మోపాల్సిందేనన్నది కన్నడ పాలకుల వాదన. ఇందుకు సహకరించాలని కూడా ప్రజలకు కర్ణాటక ప్రభుత్వం కోరుతుంది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఇచ్చి అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వీటిని అమలు చేయాలంటే ఎడా పెడా పన్నులను పెంచుతూ పోతుంది. తాజాగా పెట్రోలు, డీజిల్ పై అమ్మకపు పన్ను ను పెంచింది. పెట్రోలు ధరపై మూడు రూపాయలు, డీజిల్ ధరపై లీటరకు 3.02 రూపాయలు పెంచుతూ కర్ణాటక సర్కార్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పెంచిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. దీనివల్ల ఖజానాకు 2,800 కోట్ల రాబడి సమకూరుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఉచిత విద్యుత్తును అమలు చేయడానిక విద్యుత్తు ఛార్జీలను పెంచింది. మద్యం ధరలను కూడా విపరీతంగా పెంచింది. దేశీయ లిక్కర్ పై అదనపు ఎక్సైజ్ డ్యూటీ 20 శాతాన్ని పెంచారు. ఇక ఆదాయం వచ్చే అన్ని మార్గాలను వెతుక్కుంటూ కన్నడ సర్కార్ ధరలను పెంచుతూ వెళుతుంది. ఇప్పుడు తెలంగాణలోనూ ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం మోపక తప్పని పరిస్థితి అంటున్నారు ఆర్థిక నిపుణులు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చింది. వీటిని అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఇక మద్యం ధరలను పెంచుతారన్న ప్రచారం జరుగుతుంది. అలాగే ఆదాయం పెరిగే మార్గాలపై ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇటీవల వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. అందులో ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ వంటి శాఖల అధికారులు ఉన్నారు. దీంతో ఇక్కడ కూడా ఆ శాఖలకు సంబంధించిన క్రయ విక్రయాల్లో పన్నులు పెంచే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే స్థానిక సంస్థలు ఉండటంతో ఇప్పుడు చేస్తారా? తర్వాత చేస్తారా? అన్నది తెలియదు కానీ.. పన్నులు పెంచడమయితే గ్యారంటీ అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇందుకు అతీతం కాకపోవచ్చు. ఎందుకంటే అక్కడ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ తో సక్సెస్ సాధించింది. ప్రజలు కూటమికి పట్టం కట్టారు. అయితే ఏపీలో ప్రభుత్వం ఏర్పడి పది రోజులు కూడా కాలేదు. కానీ రానున్న రోజుల్లో కొన్ని ధరలు పెరిగే అవకాశాలను కొట్టిపారేయలేమంటున్నారు ఉన్నతాధికారులు. ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఖచ్చితంగా ప్రజలపై భారం మోపాల్సిందే. అంతే తప్ప ఇప్పటికిప్పుడు సంపద సృష్టి సాధ్యం కాదు. అయితే కర్ణాటక, తెలంగాణ కంటే ఏపీకి ఒక విషయంలో అనుకూలత ఉంది. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అక్కడ కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవచ్చు. ఇకపోతే ఉచితాలు ఇస్తామని చెప్తారు మన నాయకులు. ఉచితాలు ఎంతకాలంఇవ్వగలదు ఏ ప్రభుత్వమైనా? ప్రజలు ఎప్పుడూ ఉచితంగా వసతులు కల్పించమని అడగరు. కొన్ని సేవలు ఉచితంగా కల్పించటమనేది సంక్షేమానికి కట్టుబడి ఉన్న రాజ్యాంగంగా ప్రభుత్వాలు వాటంతట అవే ఏర్పాటు చేస్తుంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలని కోరుకునేవారుంటారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన ఉచితంగా అందించాలని కూడా కోరుకుంటారు కొన్నివర్గాల వారు. మన దేశంలో ఉన్న విచిత్రం ఏమంటే ప్రాథమిక విద్యకు ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తాం; అదే ఉన్నత విద్యకు ప్రభుత్వ వ్యవస్థల వైపు చూస్తాం. ఉదాహరణకు గవర్నమెంటు కాలేజీలో డాక్టరు కోర్స్, ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశం పొందటం ప్రతిష్టాత్మకం. అదే ఎల్కేజీ దగ్గరి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రైవేటు బడుల్లో చదవటం కోరుకుంటాం. ప్రభుత్వ బడుల్లో పరిస్థితిని మెరుగుపరిచే కార్యక్రమాన్ని మధ్యతరగతుల వారు పెద్దగా అభినందించరు. ఎందుకంటే వాళ్ల పిల్లలు ఆ బడులకు పోరు గనుక. ఈ దమన నీతి నుంచి మనిషి బయటపడాలి. మెరుగైన వైద్యం, మెరుగైన విద్య మౌలిక వసతుల కల్పనలో భాగంగా, అభివృద్ధి కార్యక్రమంగానే చూడాలి. ఎక్కువ మంది ప్రజలు మెరుగైన రవాణా సౌకర్యం కావాలనుకుంటారు కానీ, డొక్కు బస్సుల్లో గుంతల రోడ్లలో ఉచిత ప్రయాణం కోరుకోరు. ఇట్లాంటి హామీలను ప్రజలే తిరస్కరించాలి. ఇక్కడే ఓటరు విజ్ఞత తెలిసేది. ఇప్పుడు గనక మనం నోరు తెరవకపోతే వచ్చే ఐదేండ్లు ఐదు వేళ్లతో నోరు మూసుకోవాల్సిందే. ఇక్కడ ఏది కోరుకోవాలి? నోరెత్తి అడిగే స్వేచ్ఛా లేక నోరు మూసుకొని మౌనంగా ఉండే దౌర్బల్యమా? మనం స్వేచ్ఛను పరిరక్షించుకోవాలంటే మన ఓటును అమ్ముకోకూడదు. ప్రలోభం ఎంతటి బలమైనదైనా కూడా. ఓటుకు 500 ఇచ్చారనుకుందాం. అంటేఏడాదికి వంద. అదేనా మన ఓటు విలువ? అసలు మన ఓటుకు ఇంత అని విలువ కట్టగలమా? కానీ ఏపీలో టీడీపీ వల్లనే దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం మనుగడ సాగిస్తుండటంతో కేంద్ర సహకారం లభిస్తుందని ఇప్పుడిప్పుడే పన్నుల భారం ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం మీద మూడు రాష్ట్రాల్లో ముందు ముందు ఎన్నెన్ని రకాల పన్నులు వేస్తారో? ఏమేమి నిర్ణయాలు వెలువడుతాయోనన్న భయం ఇప్పుడు ప్రజలకు పట్టుకుంది.

# పోస్టుల కోసం... అధికారుల లాబీయింగ్

విజయవాడ, జూలై 10, ఐదు సంవత్సరాలు అడ్డగోలుగా అధికారాన్ని ఎంజాయ్ చేశారు. అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ నేతలకు తొత్తులుగా వ్యవహరించారు. వారి మాటే వేదమన్నట్లు.. రూల్స్ పక్కనపెట్టి ఏం చేయమంటే అది చేసి చూపిచ్చారు. అలాంటి స్వామిభక్తులు ఇప్పుడు ప్రభుత్వం మారగానే ప్లేట్ మారుస్తున్నారు. ఇప్పుడు తిరిగి పవర్ ఎంజాయ్ చేయడానికి తమవంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కూటమి నేతలతో బంధుత్వాలు కలుపుకుంటూ కీలక స్థానాలలో పోస్టింగ్‌ల కోసం లాబీయింగ్ చేసుకుంటున్నారు. దాంతో అర్హత ఉన్నా వివిధ కారణాలతో లూప్ లైన్ లో ఉన్న అధికారులు ఇదేం గోలని టెన్షన్ పడుతున్నారంట. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వ హాయంలో ఎన్నడూ లేని విధంగా పోలీస్, రెవెన్యూ లాంటి కీలక విభాగాలలో పోస్టింగ్ విషయంలో జరిగిన తంతుపై రాష్టమంతా నివ్వెర పోయింది. కొంతమందికి అసలు పోస్టింగ్ ఇవ్వడం అటుంచి కనీసం లూప్ లైన్ లో అవకాశం కూడా ఇవ్వలేదు. దీంతో వారు మూడు సంవత్సరాల పాటు జీతాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి వారు రాష్ట వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్నారు. సమర్థత ఉన్నప్పటికి వర్గం , సానుభూతి పరుడు లాంటి కారణాలతో ఇబ్బంది పెట్టారు. పోలీసు, రెవెన్యూ విభాగాలలో ఇలాంటి పరిస్థితి ఎక్కువగా కనిపించింది. పలువురు అధికారులు గత ప్రభుత్వంలో చాలా హడావుడి చేసారు. కీలక స్థానాలో పనిచేశారు. మాజీ సీఎం జగన్‌కు ఆప్తులైన నాయకులు ఏం చెబితే అదే చేశారు. దాంతో టీడీపీ, జనసేన నాయకులు అప్పట్లో వారికి టార్గెట్ అయి పలు సమస్యల్లో ఇరుక్కున్నారు. అప్పట్లో టిడిపి శ్రేణులు అటువంటి అధికారులు, నేతలపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఎన్నికల పోలింగ్ , తర్వాత కౌంటింగ్ కు ముందు కూడా టీడీపీ , కూటమి నాయకులపై చంద్రగిరి, తిరుపతి, పుంగనూరు లాంటి చోట్ల కేసులు నమోదు చేసారంటే ఎంత స్వామి భక్తిని ప్రదర్శించారో అర్థం అవుతుంది. ఇలాంటి వారంతా ఇప్పుడు ఒక్కసారిగా అధికారం మారడంతో.. కూటమి నేతలతో బంధుత్వాలు కలుపుతూ.. గతంలో వారికి సన్నిహితులమని చెప్పుకుంటూ పోస్టింగ్స్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. కీలక పోస్టుల కోసం పెద్ద మొత్తం డబ్బులు ఇస్తామని ప్రతిపాదనలు కూడా పెడుతున్నారంట. తిరుపతి నగర పాలక సంస్థలో మాస్టర్ ప్లాన్ రహదారులు, టిడిఅర్ బాండ్స్ కుంభకోణంలో కీలక పాత్రధారి అయిన ఓ అధికారి అయితే నేను మీవాడినే గతంలో మీతోనే తిరిగాను. గత్యం తరం లేక వారు చెప్పినట్లు చేయాల్సి వచ్చిందంటూ.. ఎంతైనా ఇస్తాను తనను ఆ పోస్టులోనే కొనసాగించమని నాయకుల చుట్టు తిరుగుతున్నాడంట. అయితే అతని గురించి తెలిసిన వారు సిఫార్సు చేయడానికి భయపడుతున్నారంట. ఇక పోలీసు విభాగంలోని గత ఐదు సంవత్సరాలు హడావుడి చేసిన వారు సైతం ఇప్పుడు తాము చాల నిజాయితీగా పనిచేసామని.. అంతేకాక చాలా సార్లు కేసుల నుంచి బయట పడవేసామంటూ అంటు ఎమ్మెల్యేల చుట్టు తిరుగుతున్నారంట. అయితే కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం మీరు గత ఐదు సంవత్సరాలలో ఎక్కడ పోస్టింగ్ చేసారో వివరాలు ఇవ్వండి పరిశీలిస్తామని అంటున్నారంట. గతంలో వారు ఎక్కడా పనిచేసారో అయా ప్రాంతాల టీడీపీ నాయకులతో మాట్లాడి వారి గురించి ఎంక్వైయిరీ చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో వైసీపీ నుంచి వచ్చి కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేల చుట్టు ప్రదక్షిణాలు ఎక్కువుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. అప్పట్లో వారితో సన్నిహితంగా మెలిగిన వారు మీకోసం అప్పడు చేసాము. ఇప్పుడు మీరు అవకాశం ఇవ్వండి అని వత్తిడి తేస్తున్నట్లు సమాచారం. అయితే సిఐ నుంచి పైస్థాయి అధికారుల బదిలీలన్నీ పై నుంచి నడుస్తాయని చెప్పడంతో సదరు అధికారులు బిక్కచచ్చిపోతున్నారంట. వారి లాబీయింగ్ వ్యవహారం చూస్తూ.. గత ఐదు సంవత్సరాలుగా అర్హతలకు తగ్గ పోస్టింగ్‌లు లేక రాష్టం నలుమూలాల విసిరి వేయబడ్డ వారంతా ఇప్పుడైనా తమకు న్యాయం

జరుగుతుందా లేదా అనే సందేహపడే పరిస్థితులు వచ్చాయంటరెవెన్యూ శాఖలో సైతం ఇలాంటి దందా నడుస్తోంది. అడ్డగోలుగా పనిచేసి అక్రమాలకు సహకారించిన అధికారులు.. మీకు కూడా ఇలాగే పనిచేస్తాం.. మాకు అవకాశం ఇవ్వండి.. రెవెన్యూ లొసుగులతో మీకు లాభాలు కల్పిస్తామని అధికార నేతలకు ఓపెన్ అఫర్లు ఇస్తున్నారంట. అయితే అప్పట్లో ఇక్కట్లు ఎదుర్కొన్న ప్రజా ప్రతినిధులు వఓకే చెప్పడం లేదంటున్నారు. ఆర్డీఓ స్థాయి అధికారుల వ్యవహారం అంతా పై వారు చూసుకుంటారని ఎంఆర్వోతో పాటు కింది స్థాయి సిబ్బంది అయితే తాము చూస్తామని గతంలో తమను ఇబ్బందిపెట్టిన మీకు సహకరించే ప్రసక్తి లేదని తెగేసి చెప్తున్నారంట. మొత్తం మీద అధికార మార్పిడి తర్వాత పోస్టింగ్‌ల కోసం పోలీసులు ,రెవెన్యూలో తెగ లాబీయింగ్ జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఆర్టీఓ, మున్సిపాలిటీల్లో కూడా ఇదే తతంగం నడుస్తోందంట. చూడాలి మరి వారి లాబీయింగులు ఎంత వరకు పనిచేస్తాయో.

# ఫైర్ బ్రాండ్.... కోటంరెడ్డి



నెల్లూరు, జూలై 10, ఉమ్మడి నెల్లూరు జిల్లా పదికి పది సీట్లు టీడీపీ పరమయ్యాయి. వైసీపీ కంచుకోటలు సైతం పేకమేడలా కూలిపోయాయి. పసుపు జెండా రెపరెపలాడింది. అసలు అవకాశమే లేదు అనుకున్న చోట ఇంతటి ఘన విజయం ఎలా దక్కింది. రాష్ట్రం మొత్తం కూటమి హవా వీచినట్లే.. నెల్లూరులోనూ సైకిల్ స్పీడ్ కొనసాగిందా? లేక ఇంకేమైనా కారణముందా? అంటే కచ్చితంగా ఓ పేరు వినిపిస్తుంది.. ఆ పేరే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. పదునైన విమర్శలతో వైసీపీ కోటలను కూల్చేసిన గ్రనేడ్ మన్ కోటంరెడ్డి. ఫ్యాన్ రెక్కలు విరిచి సైకిల్‌కు కొత్త జవసత్వాలు తెచ్చేలా తొలి అడుగు వేశారు కోటంరెడ్డి. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి? ఎన్నికలకు ఏడాది ముందు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా మెలిగిన శ్రీధర్‌రెడ్డి? అంతేస్థాయిలో విభేదించి ఆయనకు దూరమయ్యారు. కోటంరెడ్డి టీడీపీలో చేరినంతవరకు ఒకలా ఉండేలా జిల్లా రాజకీయాలు? ఆయన పార్టీ మారిన తర్వాత ఒక్కసారిగా మారిపోయాయి. కోటంరెడ్డితో టీడీపీలోకి మొదలైన వలసలు? ఆ తర్వాత మరో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఓ ఎంపీ టీడీపీ గూటికి చేరేలా చేసింది. ఇలా నెల్లూరులో టీడీపీకి కొత్త జోష్ తేవడంలో కోటంరెడ్డి పాత్రను ప్రముఖంగా చెబుతున్నారు పరిశీలకులు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 అసెంబ్లీ, 2 పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. గత ఎన్నికల వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ బలంగానే ఉండేది. 2014 ఎన్నికల్లో 7 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటే.. 2019లో పదికి పది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి క్లీన్ స్వీప్ చేసింది వైసిపి. నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయ ఢంకా మోగించింది. 54 డివిజన్‌లను క్లీన్ స్వీప్ చేసింది. కాని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. వైసిపి కంచుకోట బ్లాస్ట్ అయింది. ఈసారి అన్ని స్థానాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి వైసీపీ కంచుకోటను తన వశం చేసుకుంది. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంతలా డ్యామేజ్ అవడానికి ప్రధాన కారణం టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిదే అంటున్నారు పరిశీలకులు. వైసీపీపై ఆయన చేసిన తిరుగుబాటే ఆ పార్టీకి నష్టాన్ని కలిగించిందంటున్నారు. సంచలన రాజకీయాలకు కేరాఫ్‌గా చెప్పే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన వ్యూహచాతుర్యంతో వైసీపీని దెబ్బతీశారు. ఫైర్ బ్రాండ్ లీడర్ అయిన కోటంరెడ్డి వైసీపీలో కీలక నేతగా వ్యవహరించేవారు. 2019లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి గత ఏడాది ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. తిరుమలకు పాదయాత్రగా వెళ్లిన అమరావతి రైతులను నెల్లూరులో కోటంరెడ్డి కలవడంతో మొదలైన వివాదం?. ఫోన్ ట్యాపింగ్‌కు దారితీయడం? చివరకు వైసీపీ నుంచి బయటకు వచ్చినంతవరకు వెళ్లింది. పార్టీ పట్ల విధేయతతో వ్యవహరించిన తనను తీవ్రంగా అవమానించడం, అనుమానించడం తట్టుకోలేని కోటంరెడ్డి కసితో పనిచేసి వైసీపీ కోటను కూల్చేశారు. నెల్లూరు రూరల్ నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసిన కోటంరెడ్డి 36 వేల ఓట్ల మెజారిటీ గెలవగా, ఆయన ఎఫెక్ట్ జిల్లాలో మిగతా నియోజకవర్గాల్లోనూ పనిచేసింది. దీంతో జిల్లాలో పది నియోజకవర్గాల్లోనూ పసుపు జెండా రెపరెపలాడుతోందిఫోన్ టాపింగ్ ఎపిసోడ్‌తో గత ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన కోటంరెడ్డి? రాజకీయంగా చాలా దూకుడు చూపారు. వరుసగా మీడియా సమావేశాలు పెట్టి రోజుకొక ట్విస్ట్‌తో వైసీపీని ముప్పుతిప్పలు పెట్టారు కోటంరెడ్డి. వైసీపీని డ్యామేజ్ చేసి తన ఇమేజ్‌ను అమాంతం పెంచుకున్నాడు. తన తిరుగుబాటుతో ప్రభుత్వ వ్యతిరేకుల్లో ధైర్యం నింపి? టీడీపీ ప్రగతికి దోహదపడ్డారు. కోటంరెడ్డిని కెలికి వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సివచ్చిందని చెబుతున్నారు పరిశీలకులు. కోటంరెడ్డి తిరుగుబాటుతో మొదలైన వైసీపీ పతనం నెల్లూరును పసుపు మయం చేసింది. కోటంరెడ్డి తర్వాత ప్రస్తుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వంటి బలమైన నేతలు టీడీపీలో చేరడం ఆ పార్టీలో జోష్ నింపింది. వైసీపీ నుంచి బయటకొచ్చిన సీనియర్ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి తాము గెలవడమే కాకుండా జిల్లాలో టీడీపీని గెలిపించడం, వైసీపీని కూకటివేళ్లతో సహా పెకిలించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

## ఎక్కడి నేతలు... అక్కడే గప్ చిప్...

గుంటూరు, జూలై 10, (న్యూస్ పల్స్)అధికారంలో ఉండగా వీరావేశం ప్రదర్శించారు. తోటి నాయకుల పై తోడ కొట్టారు. తమకు ఎదురు లేదని ఎవరు పోటీ రారని బీరాలు పలికారు. నాయకుల మెప్పుకోసం మీసాలు మెలేశారు. ప్రజెంట్ అధికారం పోయింది. ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారో అడ్రస్ లేరు. అది ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 10 సంఖ్యలో లీడర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నారు. కేసుల భయంతో ఇతర ప్రాంతాలకు వెలుతున్న నేతలు కోర్టుల ద్వారా ఉపశమనం పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వైసీపీలో గందరగోళం నెలకొంది. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, యువజన విభాగం కోఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చైతన్య ఇలా చెప్పుకుంటే పోతే ఎంతోమంది నేతలు ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసీపీ నేతలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పదిహేడు నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు ఓడిపోయారు. మొట్టమొదటి సారి కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్యకర్తలకు ధైర్యం చెప్పి ముందుండి నడిపించాల్సిన నేతలు తలోదిక్కుకు వెళ్లిపోయారు. ఎమ్మెల్యేలు లేకపోతే కనీసం ఎమ్మెల్సీలైనా అండగా ఉంటారనుకుంటే వారు కూడా అందుబాటులో లేకపోవడం కార్యకర్తలను మరింత కృంగదీసింది .కేసుల భయంతోనే ముఖ్య నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయడంతోనే ఇతర నేతల్లో ఆందోళన మొదలైంది. పిన్నెల్లి అరెస్టు రిమాండ్‌లో ఉన్నా ఆయన సోదరుడు వెంకట్రామి రెడ్డి ఎక్కడున్నది ఇంతవరకూ తెలియదు. పిన్నెల్లి బ్రదర్స్ తో పాటు వారి ప్రధాన అనుచరుడు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్ కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కిషోర్ పై అనేక కేసులున్నాయి. పంచాయతీ ఎన్నికల సమయంలో టీడీపీ నేతల కారుపై దాడి చేసిన నిందితుల్లో కిషోర్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ప్రభుత్వం మారడంతోనే ఆ కేసుల్లో అరెస్ట్ చేస్తారన్న భయంతో వెంకట్రామిరెడ్డి, కిషోర్ ఇద్దరూ కూడా విదేశాలకు వెళ్లిపోయారని అనుకుంటున్నారు. ఇక కేంద్ర టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసు గుంటూరు నేతల్ని వెంటాడుతోంది. దాడుల్లో పాల్గొన్నారని పలువురి కేసు నమోదు చేయడమే కాకుండా ప్రభుత్వం సిట్ కూడా వేసింది. దీంతో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ అప్పి రెడ్డి ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. దాడిలో పాల్గొన్న విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య కూడా ఎక్కడున్నాడో తెలియడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి చైతన్య గుంటూరులో కనిపించడం లేదు. వీరితో పాటు పలువురు కార్పొరేటర్లు, కార్పొరేటర్ల భర్తలు కూడా గుంటూరు వదిలి వెళ్లిపోయారు. కార్పొరేటర్ రోషన్, గురవయ్యలతో పాటు కార్పొరేటర్లు రమేష్, రాజేష్ లు ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. ఇప్పటికే కార్పొరేటర్ అంచాల వెంకటరెడ్డి టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్ట్ అయ్యారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసీపీ నేతలతో పాటు కార్యకర్తల్లోనూ కేసులు భయం వెంటాడుతోంది. అయితే ముఖ్య నేతలు అజ్ఞాతంలోకి వెళ్లడంపై కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. న్యాయ పోరాటం చేయకుండా ఎన్నాళ్లు దాక్కుంటారని ప్రశ్నిస్తున్నారు.

# మొహం చాటేస్తున్న నేతలు

శ్రీకాకుళం, జూలై 10,ఏపీ రాజకీయాల్లో సిక్కోలు పాలిటిక్స్ సెపరేట్? ఈ జిల్లాలో రాజకీయం ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటుంది? గేట్ వే ఆఫ్ ఆంధ్రా సిక్కోలులో నిత్యం అధికార ప్రతిపక్షాల నేతల మధ్య మాటలు తూటాల్లా పేలుతుంటాయి. తెలుగుదేశం పార్టీకి కంచుకోటైన శ్రీకాకుళం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఐతే 2019 ఎన్నికల్లో మాత్రం సిక్కోలు ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పట్టారు. ఎప్పుడూ టీడీపీ తప్ప, మరోపార్టీ గెలవని నియోజకవర్గాల్లోనూ వైసీపీ జెండా ఎగరేసింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు గత ఐదేళ్లలో వివిధ పదవులను అనుభవించారు. వైసీపీ గెలవని చోట కూడా నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ పదవులిచ్చి నాయకత్వాన్ని ప్రోత్సహించింది పార్టీ అగ్ర నాయకత్వం. ఇలా గత ఐదేళ్లు అధికారం అనుభవించిన నేతలు? తాజా ఎన్నికల ఫలితాల తర్వాత క్యాడర్‌కు కనిపించకుండా తిరుగుతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో పది స్థానాలు ఉండగా, 8 మంది ఎమ్మెల్యేలు వైసీపీకి ఉండే వారు. టీడీపీ కంచుకోటైన జిల్లాలో వైసీపీ మెరుగైన ఫలితాలు సాధించడంతో పదవుల్లోనూ పెద్దపీట వేసింది వైసీపీ. స్పీకర్ పదవితోపాటు, డిప్యూటీ సీఎం, రెండు మంత్రి పదవులను కట్టబెట్టింది. సీనియర్ నేత తమ్మినేని సీతారాం స్పీకర్‌గా పనిచేయగా, నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ డిప్యూటీ సీఎంగా మూడేళ్లు కొనసాగారు. మూడేళ్ల క్రితం జరిగిన విస్తరణలో కృష్ణదాస్ స్థానంలో ఆయన సోదరుడు ప్రసాదరావుకు రెవెన్యూ మంత్రిగా అవకాశమిచ్చారు. ఇక పలాస మాజీ ఎమ్మెల్యే సిదిరి అప్పలరాజు కూడా నాలుగున్నరేళు మంత్రిగా పనిచేశారు. టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకర్గాలకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావుకు ఎమ్మెల్సీ అవకాశమిచ్చారు. ఐతే ఇన్ని కీలక పదువులిచ్చినా గత ఎన్నికల్లో ఒక్కరూ గెలవలేకపోయారు. టీడీపీ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. ఇలా ఓటమి మూటగట్టుకున్న నేతలు? ఇప్పుడు ఇళ్లకే పరిమితమయ్యారు. ఒకరిద్దరు తప్ప, ఏ ఒక్కరూ బయటకు రావడం లేదు. ఫలితాలు విడదులై నెల రోజులు దాటుతున్నా, ఓటర్లు ఇచ్చిన షాక్ నుంచి తేరుకోని వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు.. కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో నేతల ప్రోద్బలంతో దూకుడుగా వ్యవహరించిన కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు? టీడీపీ అధికారంలోకి రావడం, విచారణల పేరుతో పాత సంగతులు తవ్వితీస్తుండటంతో కేసుల్లో ఇరుక్కుంటామనే టెన్షన్‌తో కార్యకర్తలు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. అధికారంలో ఉండగా తమను వాడుకున్న నేతలు ఇప్పుడు పత్తా లేకుండా పోవడం, కష్ట సమయంలో ఆదుకుంటామనే భరోసా కూడా ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు కార్యకర్తలు. గతంలో అధికారం అండతో దూకుడు చూపిన వారు ఇప్పుడు అండ కోసం ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు జిల్లా రాజకీయాలను ఒంటిచేత్తో నడిపిన మాజీ మంత్రి ధర్మాన ఎన్నికల తర్వాత ఎక్కడున్నారో తెలియదు. సుమారు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న ధర్మాన ఘోరంగా ఓడిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇక ఆయన సోదరుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు అప్పుడప్పుడు కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని? నెల రోజుల తర్వాత 8వ తేదీ సోమవారం బయటకు వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో దూకుడుగా పనిచేసిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ నెల రోజులుగా ముఖం చూపలేదు. ఎన్నికల ముందు భార్య దువ్వాడ వాణితో గొడవ పడిన దువ్వాడ.. మంత్రి అచ్చెన్నాయుడి చేతిలో మరోసారి ఓడిపోయారు. ఇక అధికారంలో ఉన్నన్నాళ్లు గ్రూప్ వార్‌తో రచ్చ చేసిన ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే శాంతి ఆచూకీ తెలియడం లేదని అక్కడి కేడర్ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులును విశాఖపట్నం జిల్లా పాయకరావుపేటకు రాజకీయ బదిలీ చేశారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి తలె రాజేశ్? ఓటమి తర్వాత బయటకు రాలేదు. ఇచ్ఛాపురంలో పోటీ చేసిన జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ? పదవీగండంతో బెంగపెట్టుకున్నారు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన సమయంలోనే వేరొకరికి జడ్పీ పీఠం ఇవ్వాలని మెలిక పెట్టింది పార్టీ. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలవక, ఉన్న పదవి పోగొట్టుకుని రాజకీయ భవిష్యత్‌పై ఆందోళన చెందుతున్నారు

## ఇసుకపై ట్వీట్... వార్.

విశాఖపట్టణం, జూలై 10, ఆంధ్రులకు ఇకపై ఫ్రీ ఇసుక అందించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సైతం నిన్న జారీచేసింది. కాగా ఈ అంశంపై టీడీపీకి వైసీపీకి మధ్య ట్వీట్ వార్ జరుగుతోంది. చంద్రబాబు చెప్పింది ఎప్పుడూ చేయరని, అబద్ధాలు చెప్పడం.. మోసం చేయడం బాబు నైజమని వైసీపీ ఆరోపించింది. అలానే పేరుకే ఉచిత ఇసుక విధానమని.. దీని పేరుతో కూటమి నేతలు కోట్లు దోచుకుంటున్నారని మండిపడింది. ఇసుక ఉచితంగా ఇవ్వకపోగా స్టాక్‌యార్డుల వద్ద దారుణమైన రేట్లతో ఇసుకను విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ధరలు ఒకసారి చూస్తే.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డిపో దగ్గర టన్ను ఇసుక. రూ.1225లు, విశాఖనగరంలో ఉన్న అగనంపూడి డిపోవద్ద టన్ను ఇసుక రూ.1394లు, అనకాపల్లి జిల్లా నక్కపల్లి డిపోవద్ద వద్ద టన్ను ఇసుక ధర రూ.1125లు దాదాపు ఇవే రేట్లతో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల్లో ఇసుక అందించిందని పేర్కొంది. అంతేకాదు నియోజకవర్గాల వారీగా రేట్లు ప్రకటించి అత్యంత పారదర్శకంగా ఇసుకను వైసీపీ అందించిందని, యస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలు చెల్లించిన ధర నేరుగా ప్రభుత్వ ఖజానాకు ఏడాదికి రూ.750 కోట్లు చేరిందని, ఇప్పుడు ఈ డబ్బు నేరుగా టీడీపీ కూటమి నాయకుల జేబుల్లోకి వెళ్తోందని ఆరోపించింది. అలానే మీరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు విజ్ఞులని.. వారు అన్ని గమనిస్తూనే ఉంటారని. సరైన సమయంలో బుద్ధి చెబుతారని వైసీపీ ట్వీట్ చేసింది. కాగా ఈ ట్వీట్‌పై టీడీపీ ఘాటుగా స్పంధించింది. అవును ఇసుక ఫ్రీనే.. ఇసుకకి రూపాయి తీసుకున్నట్టు నిరూపిస్తే, జగన్‌ను అసెంబ్లీలో మొదటి బెంచీలో కూర్చోపెట్టమని, చంద్రబాబుకు రిఫర్ చేస్తామని తెలిపింది.

# దేవుడ్ని చూపిస్తానంటున్న బడతడు

కర్నూలు, జూలై 10, దేవుడిని చూపిస్తా అంటున్న బాలుడుకర్నూలు జిల్లా ఆలూరు మండలంలోని కురవపల్లి గ్రామంలో ఓ విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. మొహరం పండుగ సమీపిస్తుండడంతో గ్రామంలోని ప్రజలు మొహరం వేడుకలకు సిద్ధం అవుతున్నారు. ఇదే తరుణంలో 15 ఏళ్ల వయసున్న ఒక బాలుడు చెప్పిన విషయాన్ని గుడ్డిగా నమ్మారు ఆ గ్రామ ప్రజలు. సహజంగా మొహరం వేడుకలు అంటేనే దేవుళ్లను ఎత్తుకొని ఊరేగిస్తారు. ఆ సమయంలో కొందరిపై దేవుడు ఉన్నాడని మన నమ్మకం. అలా ఒక 15 ఏళ్ల బాలుడిపై పీర్ల స్వాముల్లో ఒక స్వామి ఆ పిల్లోడిపై పూనాడని ఆ గ్రామస్తులు ఆ పిల్లోడు చెప్పిందల్లా చేశారు. గ్రామ శివారులోని పొలంలో పీర్ల స్వామి ఉన్నాడని ఆ స్వామి మట్టిలో కూరుకుపోయాడని అక్కడికి వెళ్లి తవ్వితే స్వామి కనిపిస్తాడని ఆ బాలుడు చెప్పడంతో గ్రామ ప్రజలు గ్రామ శివారులోని పొలంలో వెతకడం ప్రారంభించారు. 15 ఏళ్ల బాలుడు చెప్పిన విధంగానే గ్రామ శివారులోని పొలంలో కురవపల్లి గ్రామస్తులే కాక చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు కూడా దేవుడి కోసం వెతకడం ప్రారంభించారు. ఒకరికి ఒకరు అంటూ ఏం జరుగుతుందో అర్థం గాక గుంపులుగా జనం గుమిగూడారు. అటుగా వెళుతున్న వాహనదారులు సైతం దేవుడు కనిపిస్తాడని అక్కడే పడుకున్నారు. ఒక ఊరు రెండు ఊర్లతో ప్రారంభమైన వెతుకులాట చుట్టుపక్కల 10 గ్రామాలకు ఆ విషయం పాకింది. ఒక పిల్లవాడు దేవుణ్ని చూపిస్తున్నాడు అని నమ్మిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వేల సంఖ్యలో కురవపల్లి గ్రామానికి చేరుకున్నారు.అయితే దేవుని చూపిస్తానన్న ఆ పిల్లవాడు ఆ పొలంలో అటూ ఇటూ తిరుగుతూ ఇక్కడ ఉన్నాడు అక్కడ ఉన్నాడు అంటూ చెప్పుకొచ్చాడు. ఆఖరికి ఒకచోట గుంత తవ్వి ఒక రాయికి కొత్త జాకెట్ పీసులను చుట్టి ఇతనే దేవుడు అని చూపించాడు. నిజంగానే ఆ బాలుడు దేవున్ని చూపిస్తాడని ఆ గ్రామ ప్రజలందరూ నమ్మి తన వెంటనే నడిచారు. మా గ్రామంలో దేవుడు కనిపిస్తాడని ఈరోజు దేవుడు మా గ్రామ పొలాల్లో పుడుతున్న రోజని గ్రామంలోని అందరూ తండలుగా వచ్చామని కంటిమీద పునుగు లేకుండా దేవుడి కోసం వెతుకుతున్నామని కురవపల్లి గ్రామస్తుడు చెబుతున్నాడు. దేవుడంటే ఎవరికైనా నమ్మకమే. మారుతున్న కాలం ఆధునిక టెక్నాలజీలతో ఎంతో ముందుకు వెళ్తున్న తరుణంలో ఇలాంటివన్నీ కూడా నమ్మి ఊరి ప్రజలు ఇంత దూరం రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

# తాగునీటిని విడుదల చేసిన మంత్రులు

విజయవాడ,500 క్యూసెక్కుల త్రాగునీటిని ఇరిగేషన్ మంత్రి రామానాయుడు, ఇతర మంత్రులు బుధవారం విడుదల చేసారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నీరు లేకపోతే ప్రాణం నిలవదు. త్రాగునీటిని నిర్లక్ష్యం చేసింది మాజీ సీఎం జగన్. కొత్త ఆయకట్టుకు కూడా సాగు నీరు ఇవ్వడం రాష్ట్రాన్ని రక్షించుకోవడం. జగన్ పాలనతో ఇరిగేషన్ ను 20 ఏళ్ళ వెనక్కు నెట్టేసాడని అన్నారు.ఏపీ విభజన వల్ల వచ్చిన నష్టం కంటే జగన్ పాలన వల్ల ఇరిగేషన్ వచ్చిన నష్టం ఎక్కువ. సాగునీటికి చంద్రబాబు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. పట్టిసీమ లిఫ్ట్ నుంచీ వచ్చిన నీళ్ళు ఇప్పుడు కృష్ణా డెల్టాలో దాహార్తి తీరుస్తున్నాయి. వైసీపీ నేతలు కళ్ళు తెరుచుకుని ఇదంతా చూడాలి. ఇసుక మీద 40వేలు కోట్లు ఎలా కొట్టేయచ్చు, భూములు మైన్స్ ఎలా లోబరుచుకోవచ్చు అనే దానిపైనే వైసీపీ దృష్టి పెట్టింది. జగన్ కు రాజకీయాలలో ఉండే అర్హత లేదు అని చెపుతున్నాం. పులిచింతల లో బ్యాలన్సింగ్ రిజర్వాయర్ 30 టీఎంసీలు ఉంచే వాళ్ళం. జగన్ విధ్వంసం కారణంగా ఇప్పుడు 0.5 టీఎంసీలు కూడా లేదు. జగన్ పాలనలో నష్టపోయిన వాటిని సరి చేస్తాం. వైకుంఠపురం ప్రాజెక్టు కూడా చంద్రబాబు ప్రణాళికలో ముఖ్యమైనది. ఐదేళ్ళలో వదిలేసిన వాటిని సరిచేసి నాలుగు ఎత్తిపోతలు ఒకే రోజు ప్రారంభించాం. తాడిపూడి నుంచీ కూడా కొంత కలిపి ప్రకాశం బ్యారేజికి నీటిని తీసుకొచ్చాం. గత ప్రభుత్వం కెనాల్స్ లో కానీ డ్రెయిన్స్ లో కానీ పూడికలు తీయలేదు. కెనాల్స్, డ్రెయిన్స్ లో గుర్రపు డెక్క ఉండిపోయింది. వారం లోపల కాలువలు, డ్రెయిన్స్ కూడా పూర్తిగా శుభ్రం చేయబడతాయి. 7.38లక్షల ఎకరాల స్థిరీకరణకు మేం విడుదల చేయబోయే నీరు ఉపయోగపడుతుంది. 538 చెరువులకు త్రాగునీరు అవసరాలు తీరతాయని అన్నారు.మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ పంటలు మునిగిపోయిన పరిస్థితులు గత నాలుగైదు సంవత్సరాలలో చూసాం. అవనిగడ్డ, బందరు రైతులు ఈ ఇరిగేషన్ పూడికలు తీయకపోవడం వల్ల ఇబ్బందులు పడ్డారు. గత ప్రభుత్వం ఏది ముందు ఏది తరువాత తెలీకుండా చేయడం వల్ల ఇదంతా జరిగింది. చింతలపూడి ప్రాజెక్టుకు సరైన నీటి సరఫరా లేకపోవడం చాలా ఇబ్బందులకు గురి చేసింది. నూజివీడు, మైలవరం, తిరువూరు, చింతలపూడి ప్రాంతాలకు ఫ్లోరైడ్ సమస్య వచ్చే అవకాశం ఉందని అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పులిచింతలలో నీరు లేకపోవడానికి కారణం గత సీఎం కాదా. వృధాగా నీటిని సముద్రంలోకి వదిలేసారు. పట్టిసీమ పంపులు లేకపోతే కృష్ణాజిల్లా ప్రజల పరిస్థితి ఏమయ్యేదో చూడండి. ప్రజల అవసరాలు తీర్చే పనులు ఎక్కడా జరగలేదు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో అన్నీ జరుగుతున్నాయని అన్నారు.

# అక్రమార్కులపై విజిలెన్స్...

తిరుమల, జూలై 10,తిరుమలలో పోలీసులు దళారుల భరతం పడుతున్నారు. అక్రమంగా గదులను తీసుకుని భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారన్న సమాచారంతో నిందితులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇద్దరు దళారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూం బుకింగ్ సిస్టమ్ ద్వారా.. మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను తిరుమల టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ వ్యక్తులు తరచూ గదులు తీసుకోవడాన్ని గుర్తించారు.. పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, నిందితులు గత రెండు నెలలుగా తరచూ గదులు బుక్ చేస్తున్నట్టు తేలింది. ఈ బుకింగ్ సిస్టమ్ ను ఉపయోగించి నిందితులు దాదాపు 45 గదులను బుకింగ్ చేశారని దర్యాప్తులో వెల్లడైంది.భక్తుల ఆధార్ కార్డులతో టీటీడీ ని మోసం చేస్తూ గదులు పొందుతున్నట్లు గుర్తించామని తిరుమల 2 టౌన్ సీఐ సత్యనారాయణ చెప్పారు. నిందితులను కృష్ణా జిల్లాకు చెందిన నాగ బ్రహ్మాచారి, వరంగల్ కు చెందిన వెంకటేశ్వరరావు గా గుర్తించినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. విలాసాలకు అలవాటుపడి తిరుమలలో భక్తులను మోసం చేస్తున్నట్లు గుర్తించామని.. దళారుల వెనుక ఎవరున్నారనే కోణంలో విచారణ కొనసాగుతోందని వెల్లడించారు.నాగ బ్రహ్మాచారి, వెంకటేశ్వరరావులు నకిలీ లేదా అరువుగా తీసుకున్న ఆధార్ కార్డులను ఉపయోగించి గదులను పొందారని.. పూజా అవసరాలు, ఆపై వాటిని పెంచిన ధరలకు తిరిగి విక్రయిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నారాయణ తెలిపారు. ముందు అనుమానంతో అదుపులోకి తీసుకున్నామని.. ఆతర్వాత అసలు విషయాలు వెల్లడైనట్లు తెలిపారు.

# అవయవాల రాకెట్.....వెలుగులోకి విస్తుపోయే నిజాలు

విజయవాడ,జూలై 10, విజయవాడలో అక్రమ అవయవ మార్పిడి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. గత ఏడాది వెలుగు చూసిన అక్రమ కిడ్నీ మార్పిడి వ్యవహారం మరుగున పడకముందే మరో బాధితుడు వెలుగులోకి వచ్చాడు. ఈ దందాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐపీఎస్ అధికారుల సహకారం ఉండటంతో అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.గత ఏడాది విజయవాడ స్వర ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి వ్యవహారం వెలుగు చూసిన సమయంలో విజయవాడ పోలీస్ ఉన్నతాధికారులుగా ఉన్న ఇద్దరు ఐపీఎస్ అధికారులు చక్రం తిప్పారు. ఆస్పత్రి యాజమాన్యంలో ఉన్నవైద్యుడి బంధువైన వైసీపీ ప్రజాప్రతినిధి.. కులానికి చెందిన ఐపీఎస్ అధికారి ఈ వ్యవహారాన్ని భుజాన వేసుకుని సెటిల్ చేశాడు. పోలీస్ శాఖను నడిపించే ముఖ్యమైన అధికారులు స్వయంగా రంగంలోకి దిగడంతో కేసు కాస్త జావగారిపోయింది.తాజాగా మరోసారి కిడ్నీ రాకెట్ దందా వెలుగులోకి వచ్చింది. అవయవ మార్పడి వ్యవహారంలో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని ఫ్యామిలీ ఫ్రెండ్ పేరుతో ఓ యువకుడి కిడ్నీ కాజేశారు. ఈ వ్యవహారంలో తమకేమి సంబంధం లేదని ఆస్పత్రి చెబుతున్నా విజయవాడలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ అవయవాల మార్పిడి దందాకు తాజా ఘటన ఉదాహరణగా నిలుస్తోంది.ఆర్ధిక ఇబ్బందులతో ఉన్న వ్యక్తి సోషల్ మీడియాలో ప్రకటన చూసి కిడ్నీ విక్రయించందుకు సిద్ధపడ్డాడు. కిడ్నీ తీసుకున్న తర్వాత డబ్బులు ఇవ్వకుండా తనను మోసం చేయడంతో పోలీసుల్ని ఆశ్రయించాడు.గుంటూరు జిల్లా కొండా వెంకటప్పటయ్యకాలనీకి చెందిన నేలపాటి మధుబాబు కిడ్నీని కాజేసిన ముఠా ఇస్తామన్న డబ్బులు మాత్రం ఇవ్వలేదు. 15ఏళ్లుగా గుంటూరులోని చుట్టుగుంటలో భార్య, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్న మధుబాబు కుటుంబాన్ని పోషించుకునే వాడు. కూరగాయల వ్యాపారం, నూడిల్స్ బండి వంటి చిరు వ్యాపారాలు చేసే మధుబాబు కోవిడ్ సమయంలో తీవ్రంగా నష్టపోయాడు. కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి. లోన్ యాప్‌లలో కూడా అప్పులు చేశారు. వాటిని తీర్చడానికి సతమతమవుతున్న సమయంలో కిడ్నీ డోనర్ కావాలని ఫేస్‌బుక్‌లో ప్రకటన చూసి స్పందించాడు.దానికి బదులిచ్చిన బాష అనే వ్యక్తి కిడ్నీ దానం చేస్తే డబ్బులిస్తామని ఆఫర్ చేశాడు. రూ.30లక్షలకు కిడ్నీకి చెల్లిస్తామని చెప్పా?డు.అప్పులు తీర్చుకోవడంతో పాటు కుటుంబాన్ని పోషించుకోవచ్చని భావించిన మధుబాబు అందుకు సమ్మతించడంతో మధ్యవర్తిగా భాషా అనే వ్యక్తిని పరిచయం చేశాడు. వారిద్దరు కలిసి కిడ్నీ అవసరమున్న రోగి బంధువు సుబ్రహ్మణ్యం వద్దకు మధుబాబును తీసుకు వెళ్లారు. వైద్య పరీక్షల్లో మధుబాబు కిడ్నీ రోగికి సరిపోతుందని తెలియడంతో మొదట రూ.50వేలు చెల్లించారు.జీవన్‌దాన్ నియమనిబంధనల ప్రకారం అవయవ మార్పిడి చేయాలన్నా, దాతల నుంచి స్వీకరించాలన్నా కుటుంబ సభ్యులు, కుటుంబ మిత్రులై ఉండాలి. ఈ క్రమంలో మధుబాబును రోగి కుటుంబ మిత్రుడిగా చూపించారు. ఇందుకు అవసరమైన పత్రాలను సృష్టించారు. జూలై 15న విజయవాడలోని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ శరత్ కిడ్నీ మార్పిడి చికిత్స చేశారు. మధుబాబు నుంచి స్వీకరించిన కిడ్నీని కేతినేని వెంకటస్వామి అనే వ్యక్తికి అమర్చారని బాధితుడు చెబుతున్నాడు.బాధితుడికి తల్లిదండ్రులు లేకపోవడంతో అతనికి అవసరమైన నకిలీపత్రాలను నిందితులే సృష్టించారు. ఒప్పందం ప్రకారం ఇస్తామన్న రూ.30లక్షలు ఇవ్వకుండా కేవలం రూ.50వేలు మాత్రమే ఇచ్చారని బాధితుడు వాపోయాడు. శస్త్ర చికిత్సకు ముందు బాధితుడి ఎడమ కిడ్నీ తీసుకుంటామని చెప్పినా చికిత్స సమయంలో కుడివైపు కిడ్నీ తొలగించారు. ఇదేమటని ప్రశ్నిస్తే వైద్యుడు శరత్‌బాబు తనను బెదిరించాడని బాధితుడు ఆరోపించాడు. ఫేస్‌బుక్‌లో ప్రకటన ఇచ్చిన బాషా, మధ్యవర్తి వెంకట్ ఫోన్ నంబర్ ద్వారా తనతో మాట్లాడారని తెలిపాడు. రోగి బావ నిమ్మకాయల సుబ్రహ్మణ్యం ఆన్లైన్‌లో రూ50వేలు పంపి నమ్మకం కలిగించారని తెలిపాడు.ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే సమయంలో తనకు రావలసిన మొత్తం ఇవ్వాలని అడిగితే... ఇష్ట మయ్యే కదా కిడ్నీ ఇచ్చావు' అన్నారని, గట్టిగా అడిగితే కిడ్నీలు తీసిన వాళ్లకు ప్రాణాలు తీయడం లెక్క కాదని బెదరించారని ఆరోపించాడు. తనను మోసం చేసిన బాషా, వెంకట్, సుబ్రహ్మణ్యం, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శరత్ బాబు, వెంకట స్వామిలపై చట్టం ప్రకారం చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని మధుబాబువిజ్ఞప్తి చేశాడు. విజయవాడలోని శరత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆస్పత్రి, దానికి అనుబంధంగా ఉన్న మరో ఆస్పత్రిలో ప్రతినెల 5-10 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నారని బాధితుడు ఆరోపించాడు.కిడ్నీ మార్పిడి వ్యవహారంలో నగదు వ్యవహారంతో తమకు సంబంధం లేదని డాక్టర్ శరత్ చెబుతున్నారు. జీవన్‌దాన్ అనుమతి వచ్చిన తర్వాతే తాము ఆపరేషన్ చేశామని వైద్యుడు చెబుతున్నాడు. ఫ్యామిలీ మెంబర్స్ ఎవరు లేకపోవడంతో ఫ్యామిలీ ఫ్రెండ్ పేరుతో తీసుకురావడంతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ కమిటీకి నివేదించిన తర్వాత సర్జరీ చేశామని డబ్బులు చెల్లింపుతో తమకు సంబంధం లేదన్నారు. ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్స చేశామని తాము డబ్బులు తీసుకోలేదన్నారు.కృష్ణా జిల్లా బంటు మిల్లి మండలం కంచడం గ్రామానికి చెందిన కేతినేని వెంకటస్వామికి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశామని వెంకటస్వామి కుటుంబ మిత్రుడైన మధుబాబు దానం చేసినట్టు చెబుతున్నారు.అక్రమ అవయవాల మార్పిడి వ్యవహారాలు వెలుగు చూసినపుడు పోలీసుల పంట పండుతోంది. కేసును తారుమారు చేసి బాధితుల నోరు నొక్కేసి అసలు దోషులు బయట పడకుండా చేయడంలో కొందరు సూపర్ కాప్‌లు సిద్ధహస్తులుగా మారారు. సోషల్ మీడియాలో హీరో ఇమేజ్ కలరింగ్ ఇచ్చుకునే ఐపీఎస్‌లపై ఈ తరహా ఆరోపణలు ఉన్నాయి.

# పదవుల కోసం విశ్వప్రయత్నాలు...

గుంటూరు, జూలై 10, ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని కూటమి కట్టారు. భారీ విజయం సాధించడంలో కూటమినేతలందరూ పనిచేశారు. అగ్రనేతలు సమన్వయంతో పాలనాపగ్గాలు చేపట్టి ముందుకు సాగుతుంటే.. కింది స్థాయిలో మాత్రం కొన్ని చోట్ల ఆ పరిస్థితి కనిపించడం లేదు. టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించిన ఆ సెగ్మెంట్లో ఆ పార్టీ నేతలు తమను పట్టించుకోవడం లేదని బీజేపీ, జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ఒంటెద్దు పోకడలతో వారంతా గుర్రుగా కనిపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకి తమ ప్రభావం చూపిస్తామంటున్నారు. అసలా సెగ్మెంట్ ఏది? అప్పుడే అక్కడ ఆ పరిస్థితి ఎందుకొచ్చింది?కూటమి అఖండ విజయంతో పల్నాడు జిల్లాలో నాయకులంతా పదవులపై కన్నేశారు. నియోజకవర్గాల వారీగా టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీల నేతలు తమ వర్గాల వారికి పదవులపై ఆశలు పెట్టుకుంటున్నారు. అయితే ప్రస్తుతం పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం కూటమినేతలలో అసంతృప్తి జ్వాలలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నరసరావుపేటలో టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు భారీ మెజారిటీతో గెలవడంతో కూటమినేతలంతా సహజంగానే పదవులపై ఆశలు పెట్టుకున్నారు.ఇలాంటి తరుణంలో టీడీపీ, జనసేనల మధ్య అప్పుడే విభేదాలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ అరవింద్ బాబు ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. నరసరావుపేటకు చెందిన జనసేన ఇన్చార్జ్ ఆయన విజయానికి తనవంతు కృషి చేశారు. ఆ క్రమంలో కూటమిలో భాగంగా జనసేనకు కూడా నరసరావుపేట నియోజకవర్గం పరిధిలోని నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రావాలని జనసేన నేతలు కోరుతున్నారు.జనసేన పార్టీలో ఉండి కూటమి విజయానికి కృషి చేసిన వాళ్ళకి ప్రస్తుతం ప్రాధాన్యత లేకపోతుండటంతో జనసైనికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. నరసరావుపేట నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులకు సంబంధించి టీడీపీ వారికే ప్రాధాన్యత ఉంటుందంటూ.. తమను పట్టించుకోక పోతుండటంతో జనసేన వర్గాలు అసహనంతోకనపిస్తున్నాయి. ఈ అంశాన్ని మంత్రి లోకేష్ దృష్టికి కూడా జనసేన నేతలు తీసుకెళ్లారంట. అందరికీ న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని లోకేష్ వారికి హామీ ఇచ్చారంటజనసేన ముఖ్యనేతలు కూడా అసంతృప్తిగా ఉన్న వారిని కాస్త ఓపిగ్గా ఉండాలని సూచించారంట. కలిసికట్టుగా పని చేసుకోవాలని రానున్న రోజుల్లో అందరికీ సమానమైన పదవులు దక్కుతాయని హామీ ఇచ్చారంట. ఏదేమైనా ఇలాంటి పరిస్థితి కొనసాగితే మాత్రం రానున్న రోజుల్లో నరసరావుపేట కేంద్రంగా కూటమిలో విభేదాలు మరింత పెరిగడం ఖాయమంటున్నారు. ప్రస్తుతానికి అయితే పర్లేదు గాని స్థానికి సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉండటంతో.. ఇలాంటి అంశాలు పరోక్షంగా ప్రతిపక్ష పార్టీలకు కలిసి వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.దాంతో పాటు నియోజకవర్గంలో వైసీపీలో అసంతృప్తితో ఉన్న నేతలు ఎక్కువగా టీడీపీ కంటే జనసేన వైపే అడుగులు వేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వారికి జనసేన గేట్లు తెరుచుకుంటే.. ఆ పార్టీ మరింత బలపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అవకాశాలు తగ్గిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అందర్నీ సమన్వయపర్చుకోవాల్సిన బాధ్యత నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందరావుపై ఉందని అయితే ఆయన టీడీపీలోని విభేదాలనే కంట్రోల్ చేయలేకపోతుండటం చర్చనీయాంశంగా మారింది.తాజాగా ఎమ్మెల్యే అరవింద్ బాబు ఇంట్లోనే తెలుగు తమ్ముళ్లు ఘర్షణ పడ్డారు. ఒక వర్గంపై దాడి చేసిన 43 మంది టీడీపీ కార్యకర్తలపై నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసు నమోదు అయింది. నరసరావుపేట మండల పరిధిలోని ఇస్సపాలెం గ్రామానికి చెందిన అల్లూరు హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘర్షణలో హరికృష్ణకు తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సొంతపని నిమిత్తం మాట్లాడేందుకు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన తనపై ఎమ్మెల్యే ముందే కొందరు దాడి చేసి కొట్టారని బాధితుడు చెప్తున్నారు.సొంత ఇంట్లో అంత జరిగితే క్షతగాత్రుడు హరిక?ష్ణ మంచి నీళ్లు అడిగినా కూడా ఇవ్వకుండా డాక్టర్ అయిన ఎమ్మెల్యే చదలవాడ ఆయన్ని తోసేసి లోపలకి వళలి తలుపులు వేసుకోవడం విమర్శల పాలవుతుంది. ఎమ్మెల్యే వైఖరిపై టీడీపీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడానికి సిద్దమైంది బాధితులు వర్గం. ఆ క్రమంలో దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు లాంటి లీడర్ తర్వాత నరసరావుపేటలో టీడీపీ నంచి ప్రాతినిధ్యం వహిస్తున్న చదలవాడ అరవిందబాబు లీడర్ షిప్ క్వాలిటీస్‌పై సొంత పార్టీ వారే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరి అలాంటాయన పదవుల విషయంలో తమకు ఏం న్యాయం చేస్తారని జనసేన, బీజేపీ నేతలు అంటున్నారు.

# ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు

విజయవాడ, జూలై 10,నిరుపేదలకు రెండు పూటల నాలుగు వేలు నోట్లోకి వెళ్లడం చాలా కష్టం. అంతేకాదు... పని నిమిత్తం, ఆస్పత్రిలో చికిత్స కోసం బయట ప్రాంతాలకు వెళ్తుంటారు చాలా మంది. అక్కడ సరైన భోజనం దొరకదు. బయట హోటళ్లలో తినాలంటే... డబ్బులు సరిపోవు. అలాంటి వారికి కడుపునింపేందుకే... అన్న క్యాంటీన్ల ను తీసుకొచ్చింది టీడీపీ. అయితే... గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో... అన్న క్యాంటీన్ల ఊసెత్తలేదు. ఇప్పుడు మళ్లీ ఏపీలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చీరాగానే... అన్న క్యాంటీన్ల గురించి ఆలోచించింది. ఆగస్టు 15వ తేదీలోగా అన్న క్యాంటీన్లు తిరిగా ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి.... పంద్రాగస్టులోగా అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు.తొలిదశలో 183 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని తెలుగు దేశం (టీడీపీ) ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే టెండర్లు పిలిచారు అధికారులు. ఈనెల 22 వరకు టెండర్లకు గడువు ఉంది. దీంతో... నెలాఖరులోగా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే సంస్థలకు సంబంధించిన టెండర్లను ఖరారు చేయనుంది ఏపీ ప్రభుత్వం. మరోవైపు... గత టీడీపీ ప్రభుత్వంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ల భవనాలకు మరమ్మతులు చేస్తున్నారు. అందుకోసం 20 కోట్ల రూపాయలు వెచ్చించారు. ఐవోటీ డివైజ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కోసం 7 కోట్ల రూపాయలు కేటాయించింది టీడీపీ ప్రభుత్వం. మరో 20 అన్న క్యాంటీన్లకు కొత్త భవనాల నిర్మాణం, పాత పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం 65 కోట్లు విడుదల చేయనుంది. దాతల నుంచి విరాళాల సేకరణఅన్న క్యాంటీన్ల నిర్వహరణ కోసం ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దాతల నుంచి విరాళాలు సేకరించాలని భావిస్తోంది. ఇందు కోసం అన్న క్యాంటీన్ల పేరుతో ట్రస్ట్ ప్రారంభించి.. ప్రత్యేకంగా వెబ్‌సైట్ తయారుచేయబోతున్నారు. దాతలు ఇచ్చే విరాళాలకు ఆదాయపన్ను మినహాయింపు ఉంటుందని అధికారులు చెప్తున్నారు. అన్న క్యాంటీన్ల పూర్తి భావం ప్రభుత్వంపై పడకుండా... సరికొత్త ఆలోచన చేస్తున్నారు. దాతల సాయంతో అన్నా క్యాంటీన్లు నిర్వహించాలని డిసైడ్ అయ్యారు. విరాళాల సేకరణ కూడా మొదలుపెట్టారు. అంతేకాదు... మరో కొత్త ఆలోచన చేశారు సీఎం చంద్రబాబు. పుట్టినరోజు జరుపుకునే వారు ఎవరైనా సరే... అన్న క్యాంటిన్ ద్వారా పేదలకు భోజనం అందిచొచ్చని చెప్పారు.అన్న క్యాంటీన్లలో రేట్లు ఇలా...పేద ప్రజలకు రెండు పూటలా కడుపు నిండా భోజనం అందించాలన్నదే అన్న క్యాంటీన్ల లక్ష్యం. ఈ క్యాంటీన్లలో టిఫిన్, భోజనం ధరలు చాలా తక్కువ. గత టీడీపీ హయాంలో కేవలం 5 రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిచేవారు. అయితే... ఇప్పుడు ఆ రేట్లు మారుస్తారా..? ధరలు పెంచుతారా...? అన్న చర్చ ప్రజల్లో ఉంది. టీడీపీ ప్రభుత్వ మాత్రం గతంలో మాదిరిగానే తక్కువ ధరలకే పేదలకు భోజనం అందించాలని భావిస్తోంది. కేవలం 5 రూపాయలకే టిఫిన్, ఐదు రూపాయలకే భోజనం అందిస్తామని చెప్తోంది. అంటే... 10 రూపాయలు పెడితే... రెండు పూటలా కడుపు నింపుకోవచ్చు. ఇది నిజంగా... రాష్ట్రంలోని పేద ప్రజలకు శుభవార్త అనే చెప్పాలి.

# ఖాజీపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై సస్పెన్షన్ రద్దు చేయండి.

**-జిల్లా కలెక్టర్ కు ఫ్యాప్టో వినతి.**

బద్వేలు,కలుషితమైన నీరు త్రాగి విద్యార్థులు అస్వస్థతకు గురైనారనే కారణంగా ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.ఉమాదేవి పై విధించిన సస్పెన్షన్ ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అధికారి జి.గంగాధర గౌడ్ ను కలిసి ఫ్యాప్టో ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ కుమార్, సెక్రటరీ జనరల్ ఎస్.మొహమ్మద్ ఇర్షాద్ లు మాట్లాడుతూ ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైనరనే కారణంగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు టి.ఉమాదేవిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారన్నారు. వాస్తవానికి ఆ ఘటనలో ప్రధానోపాధ్యాయురాలు తప్పేమీ లేదన్నారు. పాఠశాలలోని వాటర్ ట్యాంక్ నందలి నీటిని పలువురు విద్యార్థులు త్రాగినప్పటికీ కేవలం ముగ్గురు, నలుగురు విద్యార్థులు మాత్రమే అస్వస్థతకు లోనయ్యారన్నారు. వర్షాకాలం ప్రారంభమై కొన్ని ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని వారు పేర్కొన్నారు. అందులో భాగంగానే డయేరియా కారణంగా కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. ఈ సంఘటనకు ప్రధానోపాధ్యాయురాలని బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేయడం బాధాకరమని వారు పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలకు ప్రభుత్వం నుండి రావలసిన మెయింటెనెన్స్ గ్రాంట్స్ మంజూరు కాలేదని పేర్కొన్నారు. గ్రాంట్స్ లేకపోవడం మూలాన పాఠశాలల్లో వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, ఇతర కార్యక్రమాల నిర్వహణ కష్టతరంగా ఉందని వారు తెలిపారు. గత రెండేళ్లుగా పాఠశాల అవసరాలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులే తమ సొంత ఖర్చులు వెచ్చిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాఠశాలల్లో జరిగే చిన్న చిన్న సంఘటనలకు సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి, ప్రధానోపాధ్యాయురాలిపై విధించిన సస్పెన్షన్ ను రద్దు చేయించడంతోపాటు, పాఠశాలలకు ప్రభుత్వం నుండి రావలసిన మెయింటెనెన్స్ గ్రాంట్ ను విడుదల చేయించుటకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.ఇలియాస్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.బాలగంగి రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, ఏపీటీఎఫ్ (257) జిల్లా అధ్యక్షులు కె.ఖాదర్ భాష, ఏపీటీఎఫ్ (1938) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అబ్దుల్లా, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్ రఘునాథరెడ్డి, బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఆర్.హరి కొండయ్య, రూటా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. అబ్దుల్ హకీం, స్టేట్ కోఆర్డినేటర్ ఎస్. మహమ్మద్ అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

తిరుపతి,తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు బుధవారం నాడు తిరుచానూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీసుల యొక్క పనితీరును సమీక్షించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కొత్త చట్టాల రిజిస్టర్ లను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. గంజాయి మరియు సంఘ విద్రోహ శక్తుల కార్యకలాపాలపై గట్టి నిఘా పెట్టాలి. రాత్రిపూట గస్తీలు సమర్ధవంతంగా చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా కట్టడి చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. బ్లాక్ స్పాట్లను గుర్తించి వార్నింగ్ సిగ్నల్ వ్యవస్థ, సూచిక బోర్డులు, స్టాపర్లు ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకోవాలి. ఫిర్యాదు అందిన వెంటనే విచారణ జరిపి పరిష్కారం మార్గం చూపాలని అన్నారు..

# ఇంజక్షన్లు వికటించి: 17 మంది రోగులకు అస్వస్థత

అమరావతి,ఏపీలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి 50 పడకల ప్రభు త్వాస్పత్రిలో మంగళవారం రాత్రి ఇంజక్షన్‌లు వికటించ డంతో పలువురు రోగులు అస్వస్థతకు గురయ్యారు.నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన రోగులు, బాలింతలు రెండు మూడు రోజులుగా ఆస్పత్రిలో ఉన్నారు. మంగళవారం రాత్రి విధుల్లో ఉన్న వైద్యురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో నర్సులు వీరికి ఇంజక్షన్లు ఇచ్చారు.కాసేపటికే పై అంతస్తులో చికిత్స పొందుతున్న రోగులు వాంతులు, విరేచనాల తో ఇబ్బంది పడ్డారు. కొందరికి చలి జ్వరం వచ్చింది.

వీరిలో ఐదుగురు చిన్నారు లు ఉన్నారు.విషయం తెలుసుకున్న వైద్యాధికారి వీరందరికీ విరుగుడు మందులు ఇస్తూనే పోలీసులు, ఉన్నతాధికారులకు తెలియజేశారు. రోగుల సహాయకులు భారీగా చేరుకోవడంతో అక్కడ ఆందోళన నెలకొంది.హోం మంత్రి వంగలపూడి అనిత కలెక్టర్‌తో మాట్లాడా రు. చివరకు అంబులెన్స్‌ల్లో 17 మందిని అనకాపల్లి ఆస్పత్రికి తరలించారు.బాధితుల్లో సింహాద్రి అనే రోగి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు వైద్యాధి కారి తెలిపారు. ఇంజక్షన్లు వికటించడంపై ఉన్నతాధి కారులు విచారణ ప్రారంభిం చారు.

# కార్మికుల హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లు రద్దు చేయాలి.

## కార్మికులపై రాజకీయ వేధింపులు చేయరాదు.సిఐటియు డిమాండ్.

## తహశిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు.




నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-జాతీయ కోరికల దినం పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రుద్రవరం తహశిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి, ఆశ కార్మికులు, మరియు ఉపాధి హామీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మనోజ, పద్మావతి, కృపావతి, మండ్ల పామన్న మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని, కార్మిక హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ లకు అనుకూలంగా పనిచేశాయని, అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, నేషనల్ హెల్త్ కమిషన్, వెలుగు, ఉపాధి హామీ, మెప్మా, సమగ్ర శిక్ష, ఆయుష్, గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్, సేంద్రియ వ్యవసాయం, 108,104 మొదలగు ప్రభుత్వ పథకాల్లో పనిచేసిన కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించలేదని వారి వేతనాలు చెల్లించలేదని, పిఎఫ్ , ఈఎస్ఐ మొదలగు సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందాయని, అందుకు గత ప్రభుత్వాలకు తగిన శాస్తి జరిగిందన్నారు. ప్రస్తుతం పరిపాలించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలయిన కార్మికుల న్యాయమైన సమస్యలన్నీ పరిష్కరించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని, ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చాలా జిల్లాల్లో స్కిమ్ వర్కర్ల పైన జరుపుతున్న రాజకీయ వేధింపులను ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలకు కృషి చేయాలి.



శ్రీ ప్రస్థానం-గడివేముల:- జులై 11:- సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు వెంటనే క్రుషిచేయాలని ప్రజాసంఘాలు అద్వర్యంలో గడివేముల తహశీల్దార్ కార్యాలయంం ఎదుట నిర్సన తెలిపి తహశీల్దార్ జమాల్ ఉద్దీన్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించారు ఉద్యోగ, కార్మికుల స్కీమ్ వర్కర్ల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే పరిష్కరించాలని దేశ వ్యాప్తంగా నేడు జరుగుతున్న "డిమాండ్స్ ,డే, నిర్వహించడం జరిందన్నారు కార్మికులు, ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్నాయని.పెరుగుతున్న ధరలతో అరకొర జీతాలతో కుటుంబాల పోషణ కష్టంగా మారిందని నిత్యవసర ధరలు అదుపు చేయాలని కోరారు. ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని. తెలిపారు,బడ్జెట్ నిధుల కోతతో అన్ని రంగాల కార్మికులకు, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని బడ్జెట్లో నిదులు పెంచాలని డిమాండ్ చేసారు.ఈ నేపధ్యంలో సార్వత్రిక ఎన్నిల ముందు కార్మిక సంఘాలు స్కీమ్ వర్కర్లు అంగన్వాడీ అశ మద్యాహ్నం బోజన కార్మికులు ఐకెపి వి ఆర్ ఎ లు అనేక రంగాల్లో పనిచేస్తున్న వారికి నేటి పాలకులు ఎన్నికల హమిలు ఇవ్వడం జరిందన్నారు వీటి అమలకు క్రుషిచేయాలని డిమాండ్ చేసారు.

# సర్పంచ్ చేతుల మీదుగా బీమా పథకం..

శ్రీ శ్రీ ప్రస్థానం-పాణ్యం ఇన్చార్జి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడిగరేవుల గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకుడు సర్పంచ్ మోహన్ రెడ్డి,మాట్లాడుతూ..... గడిగరేవుల గ్రామంలో గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న చిటికెల చెన్న రాయుడు అనారోగ్య కారణంగా చనిపోవడం వలన సంబంధిత అధికారికి తెలియజేసి బీమా అమౌంట్ కు సంబంధించిన పేపర్స్ చిటికెల చెన్నారాయుడు కుటుంబానికి అందించాము అన్నారు. వైయస్ఆర్సీపీ నాయకుడు సర్పంచ్ మోహన్ రెడ్డి,



# గౌరవ ముఖ్యమంత్రివర్యుల పై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలన్నీ తిరిగొస్తున్నాయి..

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్..

కర్నూలులో 6 కొత్త ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన మంత్రి టి.జి భరత్.. కర్నూలు బస్టాండును రాష్ట్రంలోనే బెస్ట్ బస్టాండుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం.. త్వరలోనే విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు.. మంత్రి టి.జి భరత్ఐదేళ్ల క్రితం వెళ్లిపోయిన పరిశ్రమలన్నీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలులోని ఆర్టీసీ బస్టాండులో 6 నూతన బస్సులను ఎంపీ నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటేనే అందరికీ ఒక నమ్మకమన్నారు. ఐదేళ్ల క్రితం గన్నవరం నుండి వెళ్లిపోయిన అశోక్ లేలాండ్ యూనిట్ మళ్లీ తమ యూనిట్‌ను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిందన్నారు. దీంతో పాటు ఇంకా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నట్లు చెప్పారు. ఇక కర్నూలు ఆర్టీసీ బస్టాండును రాష్ట్రంలోనే బెస్ట్ బస్టాండుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా బస్టాండును అభివృద్ధి చేయడంతో పాటు ఆర్టీసికి ఆదాయం వచ్చేలా ముందుకు వెళతామన్నారు. త్వరలోనే కర్నూలు ఆర్టీసీ బస్టాండులో ఉన్న సమస్యలపై సమీక్ష నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన 6 బస్సులే కాకుండా ప్రయాణీకులకు అవసరమైతే మరిన్ని బస్సులు ఏర్పాటుచేసేందుకు సిద్ధమన్నారు. ఇక త్వరలోనే విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి చర్చించినట్లు పేర్కొన్నారు. ఎంపీ నాగరాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు అన్నీ అమలుచేసే దిశలో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్.ఎం శ్రీనివాసులు, డీఎంలు సుధారాణి, సద్దాం హుశేన్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

## రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించండి

## వైద్య శాఖ అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా

నంద్యాలవర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ఆమె సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ అధికారులతో సమన్వయం చేసుకొంటూ కలుషిత నీటి సరఫరా, పారిశుద్ధ లోపం లేకుండా సీజనల్ వ్యాధులు అరికట్టాలని ఆమె సూచించారు. రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో డ్యూటీ ప్రకారం డాక్టర్లు కచ్చితంగా అందుబాటులో ఉండి, సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులు కలెక్టర్ ఆదేశించారు. మూడు నియోజకవర్గాలలో గిరిజన ప్రాంతాలు ఉన్నాయని...ఆ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెలివరీలు జరగాలన్నారు. దీబగుంట్ల, జూపాడు బంగ్లా మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డెలివరీలకు అనుకూలమైన సౌకర్యాలు లేనందున డెలివరీలు జరగడంలేదని మిగిలిన 50 పీహెచ్సి లలో డెలివరీలు జరుగుతున్నాయని టీఎంహెచ్వో కలెక్టర్ కు నివేదించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశిత ప్రకారం క్రమం తప్పకుండా వైద్య సర్వీసులు అందిస్తూ పనితీరు మెరుగుపరుచుకోవాలని వైద్య అధికారులను సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో క్రమం తప్పకుండా వెళ్లి విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి అవసరమైన మెడిసిన్ సరఫరా చేయాలన్నారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు హాస్టల్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆమె ఆదేశించారు. 100 శాతం ఆసుపత్రులలోనే డెలివరీలు కావడంతో పాటు వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కూడా పక్కాగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 104,108 వాహనాలు పర్యటించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు నిత్యం 1200 నుంచి 1400 మంది ఓపి ఉంటున్న నేపథ్యంలో అందుకు అవసరమైన చికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిజిహెచ్ సూపర్డెంట్ ఆదేశించారు. రేడియాలజిస్టు, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, ప్లేట్లేట్ అజిటేటర్ మిషన్ కొరత ఉన్నందువలన డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్య సేవలు అందించలేకపోతున్నామని జి జి హెచ్ సూపర్డెంట్ కలెక్టర్ కు నివేదించగా సంబంధిత ప్రతిపాదనలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చేవారం నుండి తాను అన్ని వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేస్తానని ఎలాంటి లోపాలు వెల్లడైనా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆమె ఆదేశించారు. జిల్లాలోని టీబీ వ్యాధిగ్రస్తులకు సరైన న్యూట్రిషన్ సపోర్ట్ ఇవ్వడంతో పాటు వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను సూచించారు.జిల్లాలో 101 ఆరోగ్యశ్రీ హాస్పిటల్లో 67 మంది ఆరోగ్య మిత్రులు ఉన్నారని అదనపు ఆరోగ్య మిత్రల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి బారిన పడిన రోగులకు ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోఆర్డినేటర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, జి జి హెచ్ సూపరింటెండెంట్ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో విద్యుత్ శాఖ అవినీతి రాష్ట్ర ప్రజలకు నష్టం

విజయవాడ ,విద్యుత్ శాఖ నిర్వహణ లోపాల కారణంగా 2019 - 24 మధ్య పదిసార్లు ప్రజల మీద 32,166 కోట్లు అదనపు భారం ట్రూఅప్ చార్జీల పేరుతో మోపారని బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు.గడచిన 5 సంవత్సరాలలో వైకాపా నేతృత్వంలోని ప్రభుత్వం అవినీతి, అసమర్థ పాలన నిర్ణయాల వలన రాష్ట్ర విద్యుత్ శాఖ మొత్తం నష్టాలు మొత్తం వెరసి 1,29,503 కోట్లుగా తేల్చారు.రాష్ట్ర ప్రభుత్వ పాలన లోపాల వల్ల 1,12,422 కోట్లతో డిస్కామ్ లు అప్పులు కుప్పలుగా పేరుకుపోయాయి. జగన్ పాలనలో పవర్ సెక్టార్ అప్పుల్లో మూలధన వ్యయం వాటా కేవలం 15% మాత్రం, నిర్వహణ వ్యయం కోసం వినియోగించింది 85% అంటే అప్పులతో ఆదాయం వచ్చే ఆస్తుల కల్పన కన్నా దోపిడీ జరిగిందని అన్నారు.

# జిల్లా నాయకత్వం మేరకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తాం...

## మనలో మనకు భేదభిప్రాయాలు వద్దు....

## తెలియక అన్న మాటలను మేము వెనక్కి తీసుకుంటున్నాం...

మంత్రాలయం,జిల్లా నాయకత్వం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని జనసేన నాయకులు లోకేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కోసిగిలోని స్థానిక ఎస్ సి కమ్యూనిటీ హాల్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగు మండల నాయకులు అనుమేష్, రామాంజనేయులు, గణేష్, ఏసేబు, సత్య, వీరారెడ్డి,రమేష్, రాజు,హాజీ, మునిస్వామి మారెప్ప, తదితరులు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి జనసేనలో కొంత అసంతృప్తి ఏర్పడింది. మా జనసేన నాయకులు లక్ష్మన్న పార్టీ ఆదేశాలు లేకుండా నియోజవర్గంలో మండల అధ్యక్ష కన్వీనర్లను నియమించారు. అందులో భాగంగా నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పార్టీ ఆదేశాలు లేకుండా మండల అధ్యక్ష కన్వీనర్లను ఎలా నియమిస్తావని హెచ్చరించడం జరిగింది. దానికి బదులుగా లక్ష్మన్న మా జనసేన నాయకులతో కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేయించారు. అది కాస్త పోలీస్ స్టేషన్ వరకు పోయింది. దానికి ఎస్ఐ గారు ఇరువర్గాలకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కు పిలిపించి సర్ది చెప్పడం జరిగింది. ఎస్ఐ గారి ఆదేశాలను అనుసరిస్తూ మేము అందరం కలిసికట్టుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాము. అందులో భాగంగా లోకేష్ మాట్లాడుతూ కొన్ని తెలియక చేసిన తప్పిదం వల్ల కొంతవరకు మా జనసేన నాయకులు ఇబ్బందులు పడ్డారు. కావున మేము కొన్ని అన్న మాటలను తప్పుగా భా విస్తూ వెనక్కి తీసుకుంటూ మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని వారన్నారు. అలాగే వీరారెడ్డి మాట్లాడుతూ లక్ష్మన్న చెప్పించడం ద్వారా నాకు తెలియక కొన్ని మాటలు అన్నాను దానికి మన జనసైనికులు అందరూ నన్ను క్షమిస్తారని ఆశిస్తూ ఇప్పటినుంచి మనమందరం కలిసికట్టుగా ఉందామన్నారు. కావున మంత్రాలయం నియోజవర్గంలో జనసేన కార్యకర్తకు చేయపరిచేది ఏమంటే మన నియోజవర్గంలో జనసేన వర్గ పోరు వద్దు రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజవర్గంలో జనసేన ఇంచార్జి గా ఎవరిని నియమించిన మేమందరం కట్టుబడి ఉంటామని తెలియపరుస్తున్నాము. ఇంచార్జి ని నియమించిన తర్వాత మండల అధ్యక్ష కన్వీనర్లను ఎవరిని నియమించిన వారితో కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఈరన్న ఆకాష్ శివలింగ ఉమేష్ ఈరన్న కేశవ్ సిద్దు అబ్దుల్ మల్లి మహబూబ్ దుర్గేష్ యోహాను ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైసీపీని ప్రజలు సాగనంపారు

## -రామన్నగూడెం ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని తన ఇష్టారాజ్యంగా ఖూనీ చేసి గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిన జగన్ సర్కార్ ను ప్రజలు చరిత్రలో నిలిచిపోయే విధంగా సాగనంపారని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని రామన్నగూడెంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయన మాట్లాడారు. ల్యాండ్, శాండు, మైను, వైను అని తేడా లేకుండా అన్ని రకాలుగా రాష్ట్రాన్ని దోపిడీ చేసిన జగన్ సిగ్గు లేకుండా నెల రోజులకే కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఆ విమర్శల్లో జగన్ విశ్వసనీయత తెలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పాలన ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అడ్డదిడ్డంగా దోచుకున్న కొట్టును తాడేపల్లిగూడెం నియోజకవర్గం చరిత్రలో ఈ ప్రత్యర్థి చవిచూడని భారీ ఓటమిని రుచి చూపించిన ఘనత నియోజకవర్గ ప్రజలకు దక్కుతుందన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానన్నారు. గత టిడిపి హయాంలో తాడేపల్లిగూడెం మండలాన్ని అభివృద్ధి చేసిన మాజీ జడ్పీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి)బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట బీమా శంకర్ రావు ( తాతాజీ) సహకారంతో ప్రజల అభీష్టం నెరవేరుస్తానన్నారు.


# తల్లికి వందనమేది?



శ్రీ ప్రస్థానం-గడివేముల :- జూలై 11:- పేదల విద్యను ప్రోత్సహించేందుకు తల్లికి వందనం పథకం కింద ప్రతి పాఠశాల విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 చొప్పున అందిస్తాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికి ఈ పథకాన్ని వర్తింపచేస్తాం'. ఎన్నికలు సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇది. బడులు తెరిచి నెలరోజులవుతున్నా తల్లికి వందనం సాయం విడుదల కోసం తల్లిదండ్రులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతంలో పేద కుటుంబాలు తమ పిల్లలను చదివించాలంటే ఇబ్బంది పడేవారు. కొందరు చదువులు మధ్యలోనే మాన్పించేసి పిల్లలను పనులకు పంపేవారు. పేదల విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారిని ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా అమ్మ ఒడి పథకం ప్రవేశపెట్టి అమలుచేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివించే పేదవర్గానికి చెందిన తల్లుల ఖాతాలకు ఏడాదికి రూ.15 వేల చొప్పున అందిస్తూ వచ్చారు. 2019 నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నాలుగు విడతల్లో 1,48,342 మంది తల్లుల ఖాతాలకు రూ.887.9 కోట్లు జమ చేశారు. డ్రాపవుట్స్ సమస్యకు చెక్ పెట్టారు. ప్రతి తల్లి తన పిల్లల్ని బడికి పంపేలా ప్రోత్సహించారు. అమ్మఒడి సాయాన్ని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల అవసరాల కోసం వినియోగించుకోగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ అవసరాల కోసం వెచ్చించేవారు. రెక్కలు ముక్కలు చేసుకుని ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించే పేద వర్గాలకు ఈ సాయం ఎంతో ఆసరా. త్వరితగతిన తల్లికి వందనం సాయం విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సురక్షిత మైనా మంచి నీటినీ అందించాలి.

## ఆర్ డబ్ల్యు.ఎస్. ఏ. ఈ. కె.సుప్రియ..





దొర్నిపాడు, జూలై:09, శ్రీ ప్రస్థానం న్యూస్:- మంచి నీళ్ల ట్యాంకును రెండు వారాలకు ఒకసారి క్రమం తప్పకుండా శుభ్రం చేయించి సురక్షిత మైనా మంచి నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యు.ఎస్. ఏ. ఈ. కె.సుప్రియ, పంచాయతి కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్,గ్రామ సర్పంచ్ లకు ఆదేశించారు..బుదవారం మండల పరిధిలోని బుర్రా రెడ్డి, క్రిష్టి పాడు గ్రామాల్లో గల మంచి నీళ్ల ట్యాంకు లను పరిశీలించడం తో పాటు క్రిష్టి పాడు గ్రామం లోని ట్యాంక్ లకు సరఫరా అవుతున్న కుందునది నీటినీ కూడా పరిశీలించి నట్లు ఆమె తెలిపారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్లు కలుషితం కాకుండా బ్లీచింగ్ పౌడర్ వేయాలని మంచి నీళ్ల ట్యాంకు చుట్టూ ఉన్నా పరిసరాల ప్రాంతాల్లో మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికుల చే తొలగించేల చర్యలు తీసుకోవాలని కోరారు.. వర్షా కాలం నేపద్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. శివ రామి రెడ్డి,సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్,హుజ్మా ,లు పాల్గొన్నారు..

# పి.ఎంఎం వి వై , పై ఇంటింటి ప్రచారం.

## ఐ .సీ.డి.ఎస్ సూపర్ వైజర్ ప్రభాకరమ్మ,

దొర్నిపాడు, జులై:09, శ్రీ ప్రస్థానం:- ప్రధాన మంత్రి వందనయోజన పథకం పై ప్రతీ గర్భిణీ, బాలింతలు తప్పని సరిగా అవగాహణ ఉండాలని ఐ సీ డిఎస్ సూపర్ వైజర్ ప్రభాకరమ్మ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. మిషన్ శక్తి సంకల్ప్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బుదవారం దొర్నిపాడు మండల కేంద్రములో గల భవన కార్మికుల ఇళ్ళ వద్దకే వెళ్ళి పి.ఎంఎంవివై, పతకం వల్ల కలిగే ప్రయోజనాల గూర్చి అవగాహన కల్పించిన పిదప వారి పేర్లను నమోదు చేసుకున్నట్లు సూపర్ వైజర్ తెలిపారు..అనంతరం గర్భిణీలు బాలింతలకు, నెల నెల తప్పని సరిగా వైద్య



పరీక్షలు చేయించుకోవాలని అలాగే గర్భిణీ మహిళలు సాధ్యమైనంత వరకు మంచి పౌష్ఠికాహారం తో కూడిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే పుట్ట బోయే బిడ్డ సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటారని పలు జాగ్రత్తలూ సూచించారు.. ఈ కార్య క్రమంలో అంగన్వాడి కార్యకర్త వెంకట సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు..

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757